కొనకంచి లక్ష్మీనరసింహారావు

# చీకటి పువ్వు

ఆమెను చూస్తుంటే ప్రకృతిలో వున్న అందమంతా ఆమె వదనంలోనే వుందా అని అనిపిస్తోంది.

ఎందరో ఆడవాళ్ళను చూశాను. వాళ్ళలో కొద్దో గొప్పో అందాన్ని చూశాను కాని ఇంత అందాన్ని ఏ ఆడదానిలోనూ చూడలేకపోయాను.

రెండునెలలవుతోంది నేను ఇంట్లోకి వచ్చి. నా పక్కపోర్షన్‌లోనే వాళ్ళుంటున్నారు.

పెళ్ళయి ఎంతోకాలం అయినట్లు లేదు. ఆమె భర్త ఏం చేస్తుంటాడో ఏమిటో నాకు తెలీదు. ఎప్పుడూ ఇంట్లోనే వుంటాడు. మరి-ఏ పని పాట లేకుండా ఎల్లిలా గడుస్తుందో?

వాళ్ళిద్దరి పేర్లు తెలుసుకోవడం నాకు పెద్ద కష్టమనిపించలేదు. కళ్యాణి- ఆమెకు తగ్గ అందమైన పేరు. అంత అందమైన ఆమెకు నల్లగా తుమ్మ మొద్దులాంటి శంకర్రావు భర్త కావడం నిజంగా అతని అదృష్టమే అనుకున్నాను.

అతనితో పరిచయాన్ని పెంచుకోవాలనిపించినా అందుకు నాకు అవకాశం కలగలేదు.

కారణం అతను ఎవరితోనూ మాట్లాడడు. ఇతరుల్ని అంతగా పట్టించుకోడు. ఈ ప్రపంచంతో సంబంధం లేనట్లు విరాగిలా కనిపిస్తుంటాడు.

కళ్యాణి పెరట్లో వున్నప్పుడు. వెనకవేపు కిటికీలోంచి నేను చూసే చూపుల్ని...ఆమె ప్రతి క్షణం గమనిస్తూ. పని వున్నా లేకపోయినా ఒక్కోసారి నేను పెరట్లో తిర్గుతుంటా. ఆమెను ఆకర్షించాలని చేసే ప్రయత్నాలు...ఎందుకని?

ఇదో రకం మానసిక ఆనందం...ఇంకా చెప్పాలంటే మానసిక వ్యభిచారం!

ఆమెకు పెళ్ళయిందని తెలిసుండి కూడా నేనెందుకింతగా ఆమె ప్రతి ఆకర్షింపబడిపోతున్నానో నాకే తెలీదు. పెళ్ళయిన ఆడదానివేపు కన్నెత్తి చూడకూడదనే ఇంగితజ్ఞానం నాకున్నా చూడకుండా వుండలేకపోతున్నాను.

నాలో ఏమిటీ మానసిక సంఘర్షణ?

మనం చేసే వెధవ పన్లను వద్దు వద్దు అంటూ మనసు హెచ్చరిస్తూనే వుంటుంది. మనసే అటువంటి వెధవపన్లని చేయమని ప్రోత్సహిస్తుంటే, ఇక మనిషనే వాడికి నీతి నియమాలతో పని వుండదేమో!

ఇప్పుడు నా మనసుకు నీతినియమాలతో పని లేనట్లుంది. లేకపోతే మరెందుకీ మానసిక వికారం?

అందమైన ఆడదాని వేపు ఆరాధనగా చూసే మానసిక జాడ్యం చాలామంది మగవాళ్ళకున్నట్లు నాకూ వుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు

ఆ మాట చెప్పటానికి సిగ్గు పడను కూడా...

ఈ జాడ్యం నాలో ధృఢంగా పాతుకు పోయింది

ఒకటి రెండుసార్లు కళ్యాణితో మాట్లాడాలని ప్రయత్నించాను

ఆమె నాకు అవకాశం ఇవ్వలేదు.

నా చూపుల్ని. చేష్టల్ని ఆమె గమనించిందో లేదో గాని ఈ మధ్య ఆమెను విపరీతంగా గమనిస్తున్నాను నేను ఆమెలో ఏదో మార్పు వొచ్చినట్లు గమనించగలిగాను

ఎందుకో ఆమె చిక్కిపోతోంది అందమైన వదనంలో విషాదపు రేఖలు స్పష్టమవుతున్నాయి కళ్ళలో కారు మబ్బులు ప్రస్ఫుటమవుతున్నాయి

ఎందుకని?

కుటుంబ కలతలా లేక సమస్యలా?

అయివుండొచ్చు!

ఆమె సీరియస్‌గా పెరట్లో బావిదగ్గర నీళ్ళు తోడుతుంటే నాకు జాలేసింది ఆమె చేతిలోంచి బకెట్ తీసుకొని నేనే నీళ్ళు తోడాలనిపించింది

అంత సీరియస్‌లోనూ కళ్యాణి అందంగానే వుంది.

కళ్యాణి ఎందుకిలా నీరసించిపోతోంది?

ఒంట్లో బావుండలేదా?

మరి-ఆమె భర్త ఏం చేస్తున్నట్లు? ఏ డాక్టర్ దగ్గరకయినా తీసుకెళ్ళొచ్చుగా?

అతనిమీద నాకు తగని కోపం వచ్చింది.

మరో రెండ్రోజులు చూశాను.

కళ్యాణి మరీ నీరసించిపోయింది.

నేను చాలా ఆందోళనపడిపోయాను

ఆమెకోసం నేను పడుతున్న ఆందోళన ఆమె భర్తకూడా పడివుండడు

పెళ్ళాన్ని సుఖపెట్టడం చేతకాని వెధవకు పెళ్ళెందుకు.. పెళ్ళాం ఎందుకు?

అసలు అటువంటి చేతగానివాడికి అందమైన పెళ్ళాం ఎందుకు?

ఆ రోజు ఆఫీసులో సరిగా పనిచేయలేక పోయాను సాయంత్రం త్వరగా ఇంటికొచ్చాను.

కల్యాణికోసం చూశాను.

కనిపించలేదు

ఇంట్లో వుందా లేదా?

ఉండే వుంటుంది

బయటకు వస్తుందేమోనని చూశాను.

చాలా సేపు గడిచిపోయినా ఆమె కనిపించలేదు

శంకర్రావు రెండుమూడుసార్లు వీధిలోకి వెళ్ళి తిరిగిరావడం గమనించాను

అతని మొహంలో ఎటువంటి భావమూ కనిపించడంలేదు

రాత్రి తొమ్మిది గంటలకు హోటల్‌కి వెళ్ళి భోజనంచేసి తిరిగివచ్చాను ఆమె గురించి ఆలోచిస్తూ ఎప్పుడు నిద్రపోయానో నాకే తెలిదు

తలుపు ఎవరో తడుతుంటే మెలుకువవచ్చింది.

**ఆమె మాటల్ని బట్టి చూస్తుంటే కావాలనే ఆమె నా గది లోకి వచ్చినట్లు వూహించగలిగాను కానీ వూహక్షు అందని ఎన్నో సందేహాలు నాలో. మీరీ నిర్ణయం ఎందుకు తీసుకున్నారు అన్నాను రెండునిమిషాలాగి.**

కళ్ళు తెరిచి చూసాను
గదిలో లైటు వెలుగుతూనే వుంది
ఎవరై వుంటారు?
వాచి చూశాను
పన్నెండూ ఇరవై...
"ఎవరూ...?"
సమాధానంగా తలుపు చప్పుడు
మరోసారి పిలిచాను
తలుపు చప్పుడు

విసుక్కుంటూ వెళ్ళి తలుపు తీసాను మతి పోయింది కళ్ళు నులుముకుని మరీ చూసాను. ఎదురుగా... కళ్యాణి



సందేహంలేదు ఆమె కల్యాణే!
ఎందుకొచ్చినట్లు? ఊహకు అందడంలేదు
"లోనికి రావొచ్చా?" చిన్నగా అందామె
ఆశ్చర్యపోయాను
"ఏమిటలా చూస్తున్నారు?"
"మీ...మి...మీరు" తడబడిపోయాను

"నేను నేనేగాని...నన్నిలా బయట నిలబెట్టి మాట్లాడటం భావ్యం కాదు"

ఆశ్చర్యంనుండి తేరుకోలేక పోతున్నాను.

నా సమాధానంకోసం ఎదురుచూడకుండా ఆమె లోనికొచ్చి చొరవగా తలుపు గెడపెట్టింది.

నాకంతా అయోమయంగా వుంది.

"ఎందుకలా ఆశ్చర్యపోతారు?"

"ఆ...అహఁ...ఏం లేదు"

"కంగారుపడకండి" చిన్నగా నవ్వుతూ అంది.

"కంగారా...లేదు" ఒక్క నిమిషం ఆగి స్థిమితపడ్డాను.

కల్యాణి ఇంటిని పరీక్షగా చూస్తోంది.

"ఇంతకీ మీరెందుకొచ్చినట్లు?" కొంచెం ధైర్యంగా అడిగాను

"మీ వుద్దేశ్యమేమిటో తెలుసుకోవాలని వచ్చాను"

"అంతే...?"

"మీరు రోజూ నావేపు ఎందుకలా దొంగ చూపులు చూస్తున్నారు?"

నా తలమీద వేయి టన్నుల బరువు పడింది. నన్ను పసిగట్టిందా? అయితేమాత్రం ఆ విషయం అడగడానికి యిదా సమయం?

"మాట్లాడరే?"

నేనేం సమాధానం చెప్పగలను? ఇంట్లోంచి బయటకు పారిపోవాలనిపించింది వీధి గుమ్మం దగ్గర శంకర్రావు కర్రో లేక కత్తో పట్టుకుని నిలబడలేదుగదా...గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి.

"మీరు నన్ను కోరుకుంటున్నారు కదూ?"

గతుక్కుమన్నాను. చెమటలు పడుతున్నాయి.

"నేనంటే మీకిష్టమా?"

నాలో సన్నటి వణుకు- వెన్నెముకలో పుట్టి వళ్ళంతా పాకింది.

"మీ కోర్కె ఏమిటో నాకు బాగా తెలుసు. ఈ రాత్రంతా నేను మీదగ్గరే వుంటాను"

అదిరిపడి చూశాను ఆమె మాటల్లో ఆంతర్యం అర్థం కావడంలేదు ఆమె మొహంలోకి చూశాను

నిరసంతో పీక్కుపోయిన మొహం...లోతుకు పోయిన కళ్ళు...మెరుపులేని చెక్కిళ్ళు...ఎరుపు తగ్గిన పెదవులు....

నాగుండెనిండా జాలి... సానుభూతి... మరో ప్రక్క భయం చివరికి బలవంతంగా గొంతు పెగుల్చుకొని పెదవులు కదిపాను "మీరు అంటున్న మాటలు అర్థం కావటం లేదు"

"మీరేం చదివారు?"

ఇదేం అసందర్భ ప్రశ్న?

అయినా అన్నాను "ఎం ఏ"

"ఎం ఏ చదివినవాడికి. వయసులో వున్న ఆడది అర్ధరాత్రివేళ ఒక మగవాడి గదిలోకి ఎందుకొస్తుందో తెలీదా?"

ఆమె మాటల్నిబట్టి చూస్తుంటే కావాలనే ఆమె నాగదిలోకి వచ్చినట్లు వూహించగలిగాను కానీ వూహకు అందని ఎన్నో సందేహాలు నాలో గిర్రున తిరుగుతున్నాయి.

రెండు నిమిషాల తరువాత అన్నాను "మీరీ నిర్ణయం ఎందుకు తీసుకున్నారు"

"మీరంటే యిష్టపడి"

"కాదు .. ఈదేశంలో ఎందరో అందమైన ఆడవాళ్ళున్నారు అసలు వయసులో వున్న ప్రతి ఆడది అందంగానే వుంటుంది అందమైన. ఆ

దానివంక చాలామంది మగవాళ్లు చూస్తూనే వుంటారు అంతమాత్రాన ఆ ఆడది పరాయి మగవాడిదగ్గరకు వస్తుందా... రాదు...కనుక మీరు నాగదికి రావడానికి ఏదో బలమైన కారణంవుంది

ఆమె మాట్లాడలేదు

"చెప్పండి... ఈ అర్ధరాత్రి మీరిలా రావడానికి కారణం ?"

"చెప్పాగా... కావాలనే వచ్చాను"

కళ్యాణి ప్రతిమాటా చాలా తెలివిగా మాట్లాడుతుందని తెలుస్తూనే వుంది. ఈ ఆడవాళ్లు ఒక పట్టాన అర్థంకారు మాటల్లో దొరికి చావరు.

"కావని నాకు తెలుసు... మీ వెనుక ఏదో కారణం వుంది"

"లేదు"

"ఉంది... మీరేదో దాస్తున్నారు"

"ఇలా మాటలతో తెల్లవారిస్తారాయేం...?"

"ఈ సంగతి మీ భర్తకుతెలిస్తే?"

"తెలుసు"

"తెలుసా ?" ఆశ్చర్యం

"తెలుసు...ఆయనే నన్ని గదిలోకి పంపారు" ఆమె మాటల్లో ఏదో గూడార్థం. గొంతులో దుగ్ధ

ఎక్కడో కథల్లో చదివాను ఎవరో చెప్పగా విన్నాను. భార్యల్ని తార్చే భర్తలున్నారని- కానీ, యిప్పుడు నా సమక్షంలో నిజంగా జరుగుతోంది

శంకర్రావు యిటువంటివాడా... అసహ్యం వేసింది

"ఇలా ఎంతమంది గదుల్లోకి నీభర్త నిన్ను పంపాడు"

కల్యాణి చురుగ్గా నావేపు చూసింది "మీరనుకున్నంత నీచుడు కాదు నాభర్త. పరిస్థితులు మమ్మల్నిలా ప్రోత్సహిస్తున్నాయి నేనంటూ చెడిపోవడం మీతోనే ప్రారంభమవుతుంది"

"అంత పోషించలేనివాడు పెళ్లెందుకు చేసుకున్నాడు ?"

"ఇటువంటి పరిస్థితివస్తుందని కలగన్నామా?"

"ఏవో కష్టాలు వచ్చాయని... అవి తొలగిపోవటానికి యిదేనా మార్గం ? అతను ఏదో ఒక పనిచేసి సంపాదం గడపొచ్చుగా..."

"ఆ సంగతి మాకూ తెలుసు కానీ ఆయనకు వుద్యోగం యిచ్చేవాళ్ళెవరు- చాలాకాలం నుంచి ఆయన వుద్యోగం కోసం ప్రయత్నిస్తూనే వున్నారు"

"అందుకని. మీరు ఇలా దిగజారిపోతారా ?"

"మేం తిండితిని వారంరోజులవుతోంది"

నా మనసు చివుక్కుమంది

ఆమె యింకా ఏవో చెబుతోంది.

నేను వింటున్నాను

"ఊరినిండా అప్పులున్నాయి ఇక అప్పు యిచ్చేవాళ్ళెంటూ ఎవరూలేరు ఇంకా ఎంతకాలమని యీ అప్పులతో బ్రతికాలి ? ఆకలిని భరించటం ఎంత నరకమో అనుభవించేవాళ్ళకు తెలుస్తుంది ఈ ఆకలి బాధల్ని ఓర్చుకునే ఓపిక యిక మాకులేదు మా బ్రతుకులు బాగుపడ్డానికి యిదే మార్గం అనుకున్నాం ఇంతకంటే పరిష్కారంలేదు నాకు అందం వుంది. నాలో యవ్వనం వుంది నాఅందం చెదరనంతవరకూ. నా యవ్వనం వున్నంతకాలం... నా శరీరం మీద డబ్బు సంపాదిస్తాను. ఇదీ ఓ వ్యాపారంలాంటిదే అని తృప్తి పడతాను. మనసు చంపుకొని ఈ శరీరం నాదికాదనుకొని మీదగ్గరకు వచ్చాను..."

నాలో ఎక్కడో సంస్కారం వుంది. సభ్యత వుంది. మానవత్వం కూడా వుంది చేతికిచిక్కిన ఆడదాన్ని వదులుకునే మగవాడు వుండడేమో! నామనసు అందుకు అంగీకరించడంలేదు కోరుకున్న అందం దూరంగా వున్నప్పుడే ఆకర్షణీయంగా వుంటుంది.



ఎలా ?

"డాక్టర్ ! మా వారిని పిచ్చికుక్క కరిచింది. మీరు వెంటనే రావాలి" అంది తాయారు కంగారుగా.

"మీరేం గాభరా పడకండి నేను వచ్చేదాకా మంచంమీద పడుకోబెట్టండి" అన్నాడు డాక్టర్.

"ఛీ...ఛీ... పిచ్చికుక్కని మంచంమీదెలా పడుకోపెడతాం..." అంది తాయారు

-శ్రీశారద (అమలాపురం)

ఆలోచించి ఓనిర్ణయానికి వచ్చాను. గబగబా బీరువాదగ్గరకు వెళ్ళి తాళంతీసి, సొరుగులోవున్న వందరూపాయలనోటు తీసుకొని ఆమె దగ్గరకు వచ్చాను

"తీసుకో...!"

ఆ నోటువంక ఒక్కక్షణం చూసి అంది కల్యాణి "నారేటు వందరూపాయలని నిర్ణయించారా ?"

నా గుండెల్లోంచి సన్నటి చురక త్రేపో మూసుకపోయింది

"అలా మాట్లాడకు..."

ఆమె ఆ నోటుతీసుకోనంది

"బలవంతంగా ఆమె చేతిలో పెట్టాను

కళ్యాణి ఆశ్చర్యపోతూ అంది "నానుంచి ఏమీ ఆశించకుండా... మీరు నాకు డబ్బివ్వడం."

"ఒక స్నేహితుడిగా యీమాత్రం సహాయం చేయకూడదా !"

ఆమె విస్మయంగా చూస్తోంది


"రేపు ఉదయం మీ ఆయన్నొకసారి నన్ను కలవమను"

"ఎందుకు?"

"అతనికి ఎలాగైనాసరే ఉద్యోగం ఇప్పిస్తాను"

కల్యాణి కళ్ళలో కాంతిర పూవత్తులు వెలుగుతున్నాయి కృతజ్ఞతగా చూస్తూ బయటకు వెళ్ళిపోయింది.

ఆ రాత్రంతా కల్యాణి గురించే ఆలోచిస్తూ ఎప్పటికో నిద్రలోకి జారిపోయాను నేను తలచుకుంటే శంకర రావుకి వుద్యోగం వేయించగలను. ప్రయత్నించాలి శంకర్రావు కోసం కాకపోయినా కల్యాణి కోసమైనా శ్రమపడక తప్పదు ఆమె



మరిలా ఇటువంటి పరిస్థితికి దిగజారిపోకూడదు

ఉదయం ఆఫీసుకి వెళుతుంటే వీధి చివర మలుపులో శంకర్రావు కనిపించాడు నన్ను చూసి తల వంచుకున్నాడు ఏదో తప్పుచేసినట్లు ఫీలయి పోతున్నాడు.

అతన్ని పిలిచాను.

దగ్గరకు వచ్చాడు.

"మీరేం చదువుకున్నారు?" అడిగాను.

"బి.కాం"

"మా ఆఫీసులో మీకు జాబ్ కోసం ట్రై చేస్తాను అప్లికేషన్ పెట్టండి"

అతడు తలూపాడు

రోజులు గడిచిపోతున్నాయి

కల్యాణి ఆ రాత్రి తరువాత మరల నాతో మాట్లాడలేదు నేను కనిపిస్తే నా వేపు కృతజ్ఞతగా చూస్తుందే తప్ప పెదవి కదపదు ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటున్నాను వాళ్ళకు తెలియకా డబ్బు శంకర్రావుకి ఇస్తూనే వున్నాను. దాంతో వారికి గౌరవం పెరిగిపోయింది

మూడు నెలలు గడిచాక శంకర్రావుకి ఉద్యోగం వేయించగలిగాను.

ఆరోజు అతని ఆనందం యింతా, అంతని కాదు నా కాళ్ళమీదపడి బోరున ఏడ్చేశాడు

కల్యాణి చూపులో అవే కృతజ్ఞతలు... వాళ్ళు నిశ్చింతగా [illegible] నాకెంతో గర్వమనిపించింది. ఆ సంసారానికి ఆధారం చూపించగలిగానని సంతృప్తి పడిపోయాను

మొదట జీతం అందుకున్న శంకర్రావు నేను వద్దంటున్నా బలవంతంగా నన్ను బార్‌కి లాక్కుపోయాడు

అప్పుడే తెలిసింది నాకు శంకర్రావు తాగుతాడని

ఏది ఏమయినా, వాళ్ళ కుటుంబం గట్టెక్కిందనే అనుకున్నాను వాళ్ళ జీవితాలలో చీకటి ఇక తొంగిచూడదని అనుకున్నాను

ఇప్పుడు నాకెంతో ఆనందంగా వుంది

ఇది వరకట్లా కల్యాణి వేపు చూడ్డం మానేశాను

ఆమె నన్ను చూసినా, తలవంచేసుకుంటున్నాను

కొన్ని నెలలు గడిచాయి-

శంకర్రావు గురించి [illegible] విషయం తెలిసింది అతను ఆఫీసులో అందరి దగ్గరా అప్పులు చేస్తున్నాడట అతనికొచ్చే జీతం సరిపోతుందే... మరి అప్పులు చేయవలసిన అవసరం ఏమొచ్చిందతనికి?

ఈ విషయం శంకర్రావునే అడగాలనుకున్నాను

ఎందుకో అడగలేకపోయాను.

వాళ్ళు వీళ్ళు చెప్పుకోగా తెలిసిందేమిటంటే... శంకర్రావు ఖర్చు మనిషి చేతిలో డబ్బుంటే విపరీతంగా ఖర్చుపెడతాడట తరచూ బార్లకి వెళతాడట

నాకు చిరాకేసింది అతన్ని మందలించాలనిపించింది

కాని ఆ పని చేయలేకపోయాను.

మరి కొద్ది నెలల్లో నేనా వూర్నుంచి ట్రాన్స్ఫరైపోయాను.

ఆఫీసులో అందరూ కలిసి సెండాఫ్ పార్టీ యిచ్చారు.

నేను వచ్చేస్తుంటే, శంకర్రావు...కల్యాణి చాలా బాధపడ్డారు.

నాతోపాటు స్టేషన్‌కి వాళ్ళిద్దరూ వచ్చారు

ఈ వూర్ని, ఇక్కడి మనుషుల్ని వదలి వెళ్ళాలంటే నాకూ బాధగానే వుంది. కాని వెళ్ళక తప్పదు ఉద్యోగ ధర్మం అన్ని బంధాలని తెంచి వేస్తుంది.

రైలు కదులుతుంటే..."తరచూ లెటర్స్ వ్రాస్తుండండి" అన్నాడు శంకర్రావు

"త్వరగా పెళ్ళిచేసుకోండి" కల్యాణి అంది.

నేను మౌనంగా తలూపాను.

నా కెందుకో ఏడుపొచ్చేస్తోంది అతి కష్టంగా గొంతులోనే దుఃఖాన్ని ఆపుకున్నాను

కల్యాణి కళ్ళలో నీటిపొరలు కమ్ముకుంటున్నాయి

కన్నీళ్ళ వీడ్కోళ్ళతో నేను వాళ్ళకు దూరమై పోయాను

ఆ తరువాత వాళ్ళ గురించి నాకంతగా తెలీదు

అందుకు కారణం ఎన్ని వుత్తరాలు రాసినా శంకర్రావు నుంచి జవాబు లేదు

కల్యాణికి లెటర్ వ్రాయాలనిపించినా, ఆ లెటర్ శంకర్రావు దృష్టిలో పడితే బావుండదని వూరుకున్నాను

అప్పుడప్పుడూ కల్యాణిని చూడాలనిపించినా, ఆ వూరు వెళ్ళలేకపోయాను.

రెండేళ్ళు గడిచాయి-

ఓ సారి ఆఫీసు పనిమీద ఆ వూరు వెళ్ళవలసొచ్చింది

ఆఫీసులో శంకర్రావు గురించి చూశాను. కనిపించలేదు

ఎంక్వయిరీ చేస్తే-సెలవులో వున్నాడని తెలిసింది.

వాళ్ళయింటికి వెళ్ళాలా వద్దా అని సందిగ్ధంలో పడిపోయాను.

శంకర్రావు తెల్లారి ఆఫీసుకి వస్తాడని తెలిసి.




## ఇంటర్వ్యూ

"డాడీ! ఇంటర్వ్యూ అంటే ఏమిటి? అడిగాడు అరవింద్.

"ఉద్యోగం కోసం వచ్చినవాళ్ళని జవాబులేని ప్రశ్నలు వేసి తికమక పెట్టడం..." చెప్పాడు వెంకట్రావు.

(బి. వి. ఎస్. బాబు, తెనాలి)

## బాటింగ్



అతనితో పాటు మర్నాడు వాళ్ళింటికి వెళ్ళొచ్చులే అని అనుకొని, హోటల్‌కి వెళ్ళిపోయాను.

రాత్రి భోజనం చేసి రూమ్‌కి వస్తుంటే, హోటల్ బాయ్ నా రూము ముందు నిలబడి నన్ను చూసి చిన్నగా నవ్వేడు

ఏమిటన్నట్లు చూశాను.

"మీకేమన్నా కావాలేమోనని..."

"ఏం అక్కర్లేదు"

"అది కాదు సార్... ఈ రాత్రికి... అమ్మాయి..."

అర్థమయిపోయింది "వద్దు" అన్నాను

"ఫామిలీకేస్ సార్, చూస్తే కాదనలేరు"

నాకు చిరాకేసి, వాడికి సమాధానం చెప్పకుండా రూము తాళంతీసి లోనికి నడిచాను

చాలా సేపటివరకూ నిద్ర పట్టలేదు. నా కళ్ళ ముందు కల్యాణి మెదులుతోంది. కల్యాణి ఎలా వుందో... ఏం చేస్తుందో...

నా ఆలోచనకు అంతరాయం కలిగిస్తూ... బయట ఏదో గలభా... కారిడార్‌లో చాలామంది అటు యిటు పరుగెడుతున్న శబ్దాలు...

తలుపు ఎవరో తడుతున్నారు.

గబగబా వెళ్ళి తలుపు తీసాను.

ఎదురుగా పోలీసులు...!

స్తంభించిపోయాను

ఇద్దరు పోలీసులు నా రూమ్‌లో చొరబడి వెతుకుతున్నారు

"రైడింగ్" అని తెలుస్తూనే వుంది.

నడవలోకి తొంగి చూశాను

రూములోంచి పోలీసులు. అమ్మాయిల్ని బయటకు లాక్కొస్తున్నారు

నేను చూస్తూనే వున్నాను

పోలీసులు నా రూమ్‌లోంచి బయటకు వెళ్ళిపోయారు

మొత్తం ఆరుగురమ్మాయిలు దొరికారు అందరూ దాదాపు అందమైన వాళ్ళే వాళ్ళ మొహాలు చూస్తుంటే బ్రోతల్స్‌లా అనిపించడం లేదు.

నా ముందు వచ్చే ఆ ఆరుగుర్ని తీసుకెళ్తుంటే. మరింత పరీక్షగా చూసాను.

అదిరిపడ్డాను.

చాలా సేపటివరకూ తేరుకోలేకపోయాను. తేరుకొని చూస్తే కారిడార్‌లో ఎవరూ కనిపించలేదు మెల్లిగా బెడ్ ఎక్కాను.

ఆ మర్నాడు ఆఫీసుకి వెళ్ళాను. ఆ రోజు కూడా శంకర్రావు ఆఫీసుకి రాలేదు

నేను తిరిగి వెళ్ళిపోయాను.

నెలరోజుల అనంతరం కళ్యాణి కోసం ప్రత్యేకించి వచ్చాను.

ఆమెకోసం ఇదివరకున్న యింటికి వెళితే. ఇల్లు ఖాళీచేసి వేరే చోటకి వెళ్ళిపోయారని తెలిసింది

ఇంటిగలాయన. వాళ్ళ యింటి అడ్రస్ చెప్పగా... వెతుక్కుంటూ వెళ్ళాను కొత్తగా కట్టిన డాబా...ఎదర యాభై గజాల ఖాళీస్థలంలో అందంగా పెంచబడిన పూలమొక్కలు-ఎవరో సంపన్నులు నివసిస్తున్న యిల్లులా వుంది.

కాలింగ్ బెల్ నొక్కాను


కొద్ది నిముషాల అనంతరం తలుపులు తెరుచుకున్నాయి


కల్యాణి నన్ను చూసి కంగారుపడిపోయింది

"మీరా...రండ్రండి..." అంటూ ఆహ్వానించింది

నవ్వుతూ లోనికెళ్ళి సోఫాలో కూర్చున్నాను.

ఆమెలో ఎన్నో మార్పులు కనిపిస్తున్నాయి దరిద్రపు ఛాయలు ఆ యింట్లో కనిపించడంలేదు



**పోస్ట్**

"పోస్ట్..." అరిచాడు పోస్ట్‌మేన్.

"చాల్లెండి సంబడం... ఇది మనిల్లు... నోరు మూసుకుని లోపలికి రండి"..." అంది భార్య.

-బి. వి. ఎస్. బాబు (తెనాలి)

సరికదా 'సిరి' ఆమె మొహంలో ప్రసన్నమవుతోంది.

"ఎలావున్నావు కల్యాణి"

"ఆ... నాకే... బాగానేవున్నాను ఉండండి! కాఫీ కలిపి తీసుకొస్తాను" లోనికెళ్ళబోయింది.

వద్దని వారించాను "ఇల్లు చాలా బావుంది... అద్దా... స్వంతమా" అడిగాను.

"స్వంతమే"

"వెరీగుడ్...నేను ఆరేళ్ళ నుంచి వుద్యోగం చేస్తున్నా, గజం భూమి కూడా కొనలేకపోయాను మీ ఆయన వుద్యోగంలో చేరిన రెండేళ్ళకే స్వంతంగా ఇల్లు కొనేశాడే..."

ఆమె మొహం పాలిపోయింది. ఏదో చెప్పబోయింది.

నేను వినిపించుకోలేదు "సరే... మీ స్వంత యింటిని ఓసారి చూడొచ్చా-?"

"ఆఁ.. అలాగే..."

ఆమె వెంట నడిచాను.

ఇంట్లో ఎక్కడ చూసినా విలువైన సామాను

బెడ్ రూమ్‌లోకి అడుగుపెట్టి ఆగిపోయాను

షాక్ కొట్టినట్లనిపించింది నా నరనరాల్లో ప్రకంపనాలు... మనసు-శరీరం వశం తప్పుతోంది

ఆ గది గోడలమీద, వివిధ భంగిమల్లో స్త్రీ పురుషుల నగ్నచిత్రాలున్నాయి వాటిని చూసాక ఎవరైనా సరే శరీరాన్ని కంట్రోలు చేసుకోలేరు

కల్యాణి వేపు చూసాను

ఆమె తల వంచుకొనుంది

నేను వెళ్ళి బెడ్ మీద కూర్చున్నాను.

ఆమె తలుపు దగ్గరే నిలబడిపోయింది.

"ఈ గది చాలా బావుంది కల్యాణి..."

"ఇక్కడెందుకు... బయట కూర్చుందాం రండి...!" చిన్నగా అంది.

నాకు యిక్కడే బావుంది

ఆమె చురుగ్గా నా వేపు చూసింది.

"పరాయివాళ్ళ బెడ్‌రూంలోకి పరాయి మగాడు రాకూడదని నాకు తెలుసు కల్యాణి ఎందుకోగాని నువ్వు నాకు పరాయిదానివనిపించటం లేదు .."

ఆమె కళ్ళలో ఎరుపు జీరలు.

"కల్యాణీ...నీకు గుర్తుందా...ఓసారి నువ్వే దొంగగా నా బెడ్‌రూమ్...ఐ మీన్ నా గదిలోకి వచ్చావు ఈనాడు నా అంతట నేనే నీ బెడ్‌రూంకి వచ్చాను కదూ"

"మీ మాటలు అర్థం కావడంలేదు"

"తలుపులు వేసి లోపలికిరా కల్యాణీ"

"ఎందుకు ?"

"ఒక ఆడా మగా యిటువంటి శృంగారమందిరంలో వున్నప్పుడు తలుపులు తీసివుంటే బావుండదు."

"ఏమిటి మీ వుద్దేశ్యం ?"

"నీ రేటెంత కల్యాణి ?"

"ఏమిటీ ?"

"నెలరోజుల్నాడితం అప్సరా లాడ్జిలో నిన్ను చూసాను."

"నన్నా ?"

"అవును నిన్నే! నివెంత వైభవంగా వెలిగిపోతున్నావో కళ్ళారా చూసాను. ఇంత సిరి ఎలా సంపాదించగలిగావో ఈ యింటికి వచ్చాక తెలిసింది"

"మీరేదో పొరబడుతున్నారు"

"నీవు వళ్ళమ్ముకొని బ్రతుకుతున్నావు-అని అనడంలో పొరపాటు లేదనుకుంటాను"

ఆమె మాట్లాడలేదు.

"ఎందుకు...ఎందుకని యిలా దిగజారిపోయావ్...నీకేం తక్కువయింది. శంకర్రావు ఉద్యోగం చేస్తున్నాడుగా? ఏం...అతని సంపాదనతో తృప్తిపడలేకపోతున్నావా ?"

"లేదు-నేను అటువంటిదాన్ని కాను లాడ్జిలో మీరెవర్నో చూసుంటారు మీరనుకున్నట్లు నేను చెడిపోయినదాన్ని కాను"

ఆమె చెంప చెళ్ళుమంది గిర్రున కన్నీళ్ళు తిరిగాయి

ఎర్రబడ్డ చెంపను తడుముకుంటూ రోషంగా నావేపు చూసింది. "ఇలా పరాయి ఆడదానిమీద చేయి చేసుకోవడం .."

"...సభ్యత కాదని నాకు తెలుసు. కానీ నీవు సభ్యత తప్పిన నీతిమాలినదానివు ఒకనాడు నీ అంతట నీవు నా దగ్గరకు వస్తే చూస్తూ... చూస్తూ నిన్ను అపవిత్రం చేయలేకపోయాను మీ కుటుంబ పరిస్థితి చూసి. మీకంటూ ఓ ఆధారం చూపించాను కానీ నీవు ఇలా దిగజారిపోవడం... ఛీ..."

కల్యాణి వెక్కి వెక్కి ఏడుస్తోంది.

"నీ విషయం శంకర్రావుకి తెలుసా?"

"తెలీదు"

"అబద్ధం..."

ఆమె మాట్లాడలేదు

"అతనికి తెలీకుండానే నీవీ పని చేయగలుగుతున్నావా? శంకర్రావే నిన్నీ స్థితికి దిగజార్చేసుంటాడు అతని ఖర్చు మనిషని నాకు బాగా తెలుసు అతని జీతం. అతని వ్యసనాలకే సరిపోదు నిజం చెప్పు కల్యాణి...నీ యీ స్థితికి కారకుడు శంకర్రావేకదూ?"

"కాదు...ఆయన చాలా మంచివారు..."

ఇది పవిత్ర భారతం. భర్త చెడగొడుతున్నా తన శరీరంతో అతను వ్యాపారం చేస్తున్నా... కల్యాణి చెప్పలేకపోయింది. మొగుడు నీచాతినీచంగా, డబ్బుకోసం, పరాయి మగాళ్ళకు తనను తార్పుస్తున్నా, నోరు మెదపని భారత నారీ నీ సహనానికి నీ పాతివ్రత్యానికిదే నా జోహార్లు మొగుడి గురించి చెడుగా చెప్పలేని ఆడవాళ్ళు ఈ దేశంలో పతివ్రతలు

"నీ పరిస్థితికి నవ్వాలో, అసహ్యించుకోవాలో అర్థం కావటం లేదు కల్యాణి" చాలా సేపటి తర్వాత అన్నాను

"కల్యాణి...కల్యాణి" బయట్నించి పిలుపు.

ఆ గొంతు శంకర్రావుది.

ఆమె కంగారుగా కళ్ళు తుడుచుకొని గుమ్మం దగ్గర్నుంచి కదిలి ముందుకు గడిచింది.

బయటనించి పెద్దగానే మాటలు వినిపిస్తున్నాయి.

గుమ్మం దగ్గరకొచ్చి నిలబడ్డాను.

శంకర్రావు నన్ను గమనించకుండా ఆమెకేదో చెప్పుతున్నాడు.

"కళ్యాణీ... ఈ రాత్రికి ఓ ధనవంతుడు మనింటికి వస్తాడు. వెయ్యి రూపాయలకి తక్కువంటే వప్పుకోలేదు నీవు కాస్త అతనికి అనుకూలంగావుంటే యింకా ఎక్కువే యివ్వొచ్చు..."

కల్యాణి అతడ్ని వారించటానికి ప్రయత్నిస్తోంది.

అతను ఆగకుండా ఆనందంగా చెప్పుకుపోతున్నాడు.

హఠాత్తుగా అతని మాటలు ఆగిపోయాయి.

గుమ్మంలోవున్న నన్ను చూసి నిర్ఘాంతపోయాడు.

నిశ్శబ్దం-

చీమచిటుక్కుమన్నా వినిపించేంతటి భయంకరమైన నిశ్శబ్దం. వాళ్ళిద్దరి ముందునుంచి మౌనంగా బయటకు నడిచాను. నా గుండెల్లో ఎన్నో భీకర కెరటాలు విరిగిపడుతున్నాయి.



## ఆవేశం–సమావేశం

"రాజకీయ నాయకులు సమావేశమై ఏం చేస్తుంటారు?" అడిగాడు మదన్.

"తమ తమ ఆవేశాలను సమంగా పంచుకుంటారు" అన్నాడు మోహన్.

-కె. భూపతి (తిరుమల)

### పేకాటకి

కళాధర్

